# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనోదయ గంగాధర ఏప్రిల్ 20 :** తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్‌లో హాక నిర్వాహకుడు జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్"ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీసీఎంఎస్ మరి యు రైతు సేవా కేంద్రాల మాదిరిగానే హాక సర్వీస్ సెంటర్ల ద్వారా కూడా రైతులకు వివిధ వ్యవసాయ సేవలు అందుబాటులోకి



వస్తాయని తెలి పారు.రైతులు ఈ సెంటర్లను సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అవసరమైన సేవలు పొందాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు కాదరి రేణుక-కనుకయ్య, వేముల భాస్కర్, రెండ్ల శ్రీనివాస్, బాస వేణి శ్రీనివాస్, తూం రాజు, సత్తు కనుక య్య, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, ప్రేమ్ కుమార్, మంత్రి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి ఘాటుతో ఎన్టీఆర్ నగర్ ఉక్కిరిబిక్కిరి

**మిర్చి తొడిమెలు కుప్పలుగా పోసి నిప్పంటించడంతో విపరీతమైన ఘాటు**

**బాధ్యతలు మరిచి హద్దులు దాటుతున్న మిర్చి కల్లాలు, కోల్డ్ స్టోరేజీల నిర్వాహకులు**

**అర్ధరాత్రి రంగంలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అడుప మహేష్**


**మిర్చి కల్లాల యాజమాన్యాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి**

**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**

నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల, ఎన్టీఆర్ నగర్ సమీపంలో ఉన్న మిర్చి కల్లాలు, కోల్డ్ స్టోరేజీల నిర్వాహకుల బాధ్యతారాహిత్యం హద్దులు దాటుతోంది. మిర్చి నుంచి వేరు చేసిన తొడిమలను నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రాత్రి బహిరంగంగా తగులబెట్టడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన ఘాటైన పొగ అలుముకుంది. ఈ విషపూరిత పొగ కారణంగా స్థానిక ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, శ్వాసకోశ బాధితులు ఊపిరి అందక తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ ప్రాంతంలో కొంత



మంది నిర్వాహకులు ప్రభుత్వ అనుమతులు లేకున్నా మిర్చి వ్యాపారం నిర్వహిస్తున్నారని, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లైసెన్స్‌లు, ఫైర్ సేఫ్టీ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు లేకుండానే కల్లాలు నడుపుతూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అడుప మహేష్ ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో వెంటనే స్వయంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. దట్టమైన పొగ కారణంగా కళ్లు మండుతున్నా, దగ్గు వస్తున్నా లెక్కచేయకుండా మొండిగా వ్యవహరిస్తున్న నిర్వాహకులను నిలదీశారు. అనంతరం వాచ్‌మెన్ సహాయంతో



స్వయంగా వాటర్ పైపుల ద్వారా మంటలను ఆర్పించి కాలుష్యాన్ని అరికట్టారు. ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ.. ఈ సమస్యపై అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అనుమతులు లేకుండా నడుస్తున్న మిర్చి కల్లాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలా జరగడం ఇప్పటికే నాలుగోసారి అని గుర్తు చేస్తూ.. ఇకనైనా మున్సిపల్ కమిషనర్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల ఆగ్రహం

**జనోదయ : హుజూరాబాద్ ఏప్రిల్ 20:** హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాలి గాయం సెప్టిక్‌గా మారడంతో గత 20 రోజులుగా ఆసుపత్రికి వస్తున్న తనుకుల సమ్మయ్యకు సరైన చికిత్స అందలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.తనుకుల సమ్మయ్య అనే వ్యక్తి కాలు సెప్టిక్ కావడంతో హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వెళ్లగా, అక్కడి పరిస్థితులు అతని కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేశాయి. రోగి పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ, వైద్యుడు ఇప్పటివరకు స్వయంగా పరిశీలించలేదని కుటుంబ సభ్యులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో కంపౌండర్ల ద్వారానే చికిత్స కొనసాగుతుండడం, వారు సరైన విధంగా డ్రెస్సింగ్ చేయలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస వైద్య అనుభవం లేని వ్యక్తులు కీలకమైన వైద్య సేవలు అందించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి.ఇంకా ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటే, రోగిని ప్రత్యక్షంగా చూడకుండానే ప్రిస్క్రిప్షన్ రాసి ఇస్తున్న వైద్యుడి వ్యవహారం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇది వైద్య వృత్తి నైతిక విలువలకు విరుద్ధమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తనుకుల సమ్మయ్యకు తక్షణమే సరైన వైద్యం అందించాలనే డిమాండ్ హుజూరాబాద్ ప్రజల నుంచి వినిపిస్తోంది.



## బసవేశ్వరుడి సేవలు

# చిరస్మరణీయం

## అదనపు కలెక్టర్ డి. వేణు



**జనోదయ : పెద్దపల్లి, ఏప్రిల్ - 20:** బసవేశ్వర ఆశయాలను, ఆలోచనలను మనమందరం ఆచరిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలు తొలగించేందుకు కృషి చేసిన గొప్ప సంస్కర్త అని తెలిపారు. "కాయకవే కైలాసం" అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని బోధించారని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం బసవేశ్వరుడు అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే వేదిక కల్పించారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేయడంతో పాటు, విద్య, ఆధ్యాత్మికత ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారని చెప్పారు.సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే బసవేశ్వరుని ఆలోచనలు ఎంతో అవసరమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, బీసీ అభివృద్ధి శాఖ అధికారులు,సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం

**198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు**

**3.70 కోట్లతో కాళేశ్వరం బస్ స్టేషన్‌కు శంకుస్థాపన**



**జనోదయ, భూపాలపల్లి, ఏప్రిల్ 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయం 198 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి నిర్మాణ పనులకు,3.70 కోట్లతో నిర్మించనున్న కాళేశ్వర బస్ స్టేషన్ శంకుస్థాపన పనుల ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్, ఎంపీ వంశీకృష్ణ తదితరులు.ఈ సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని మహా రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం శుభానంద దేవి ఆలయంలో పూజలు చేసి ఆలయ శేష వస్త్రాలు ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులకు దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కమిషనర్ హనుమంతరావు స్వామి వారి తీర్థప్రసాదాలు, పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆలయ పునర్ అభివృద్ధి, నూతన బస్టాండ్ శంకుస్థాపన నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాలు ప్రారంభించారు.ఆలయ పునర్ అభివృద్ధి పనుల వివరాలను ముఖ్యమంత్రికి దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు వివరించారు.

# చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

**అభివృద్ధి, సంక్షేమంలో కొత్త దిశగా రాష్ట్రం ముందడుగు**

**ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, బండారు శ్రావణి,ఎంపీ పార్థసారథి**

**జనోదయ : డి హీరేహాళ్ ఏప్రిల్ 20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం స్థిరమైన దూరదృష్టి, సమర్థ వంతమైన పాలన అవసరమని అది కేవలం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, బండారి శ్రావణి, ఎంపీ పార్థసారథి,వ్యాఖ్యానించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా గత పది రోజులపాటు రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 10 రోజులపాటు ప్రగతి పండుగ అనే ఒక మహత్తరమైన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ఆఖరి రోజు 10వరోజు ఈ ప్రగతి పండుగ కార్యక్రమాన్ని డి హీరేహాళ్ మండలంలోని కాదలూరు గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ప్రభుత్వం కాల్వ శ్రీనివాసులు పరిటాల సునీత బండారు శ్రావణి ఎంపీ పార్థసారథి,ప్రభుత్వ సలహాదారు షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో కాదలూరు గ్రామంలో సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన టువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం కదలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో 5 సంవత్సరాలపాటు రాష్ట్రం తీవ్ర ఆర్థిక మరియు అరాచక పాలన సంక్షోభంలో కూలిపోయిందని అన్నారు దీనితో వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయి గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి తమ పూర్తి సహకారాన్ని అందించారని ప్రజల తీర్పు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు యువగళం రథసారథి ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి బాటలో పయనిస్తున్నదని ఈ సందర్భంగా వాఖ్యానించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర ప్రజాసేవ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అలాంటి నాయకుడి ఆధ్వర్యంలో పనిచేయడం తమకు ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అన్నారు. కావున ఇలాంటి నాయకుడి జన్మదిన వేడుకలను ప్రజల మధ్యన ఘనంగా నిర్వహించాలన్న సంకల్పంతో నేడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగినది సోమవారం నాడు ఎంతో ప్రాముఖ్యత కలిగిన బసవ జయంతి కావడం ఇందుకు శుభసూచకమని ఈ సందర్భంగా బసవ జయంతి వేడుకలు కూడా ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం నందు మండల పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, ఎంపీటీసీలు గంగాధర,మొండి మల్లికార్జున, మరియు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110




మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy





## నిరుపేద కుతుంబానికి బీజేపీ నాయకుల చేయూత



**జనోదయ : చెన్నూర్**

కోటపల్లి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన నిరుపేద భాగాల సంపత్ కుటుంబాన్ని బీజేపీ పార్టీ నాయకులు చెన్నూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ తల్లి దుర్గం మంజుల స్మారకార్థం, 25 కిలోల బియ్యం సంపత్ దశ దిన కర్మ కార్యక్రమానికి అందించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాళ్లబండి శ్యామ్ సుందర్, కోటపల్లి గ్రామ భూత్ అధ్యక్షులు కాశెట్టి రాకేష్, సీనియర్ నాయకులు శేగాం చంద్రయ్య, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.